# అమ్మపాట



రచన

రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి



# అమ్మదనం కమ్మదనం

అమ్మదనం కమ్మదనం – ఒడిని చేరరా
ఆలనా పాలనా – నేను సేతురా

– చిన్ని చిన్ని చేతులిచ్చి
చిట్టి చిట్టి అడుగులేసి
చిరునవ్వులు చిందిస్తూ
అమ్మ ఒడిని చేరరా
భయమంత పోవురా
హాయి అంత నీదిరా॥

అత్త అంటు
కొత్త కొత్త మాటలంటూ
అమ్మ అంటు బుగ్గపై
చిరు పెదవులానిస్తూ
అమ్మ ఒడిని చేరరా
భయమంత పోవురా
హాయి అంత నీదిరా...



## ముంగిట పూచిన

ముంగిట పూచిన ముగ్గుల్లో
ఎలవెన్నెల వాలిన వాకిలిలో
మా ఇల్లు కావాలి వ్రేపల్లెగా
మా పాపడు కావాలి కన్నయ్యకాగా

- పొగడలు పొన్నలు పూచే వేళలు
  పాలు మీగడలు కాచే భామలు
  కవ్వపు సవ్వడి వేళలు తలపించు
  మా పాపడి చిలిపి తనాలు

- వెలుగును ఇచ్చే తూరుపు రేఖలు
  వేడుకనిచ్చే గోధూళివేళలు
  నినదించే మురళీరవములు తలపించు
  మా పాపడి పలుకులు



## మూసిన పిడికిట ఏముందో

మూసిన పిడికిట ఏముందో
ముసిముసి నవ్వున ఏముందో
కనులు నినుగని తనివి తీరవు
కలలోనైన ఏమర నీయవు

గోపెమ్మల ఇండ్ల చేరి
గోరు వెన్న ముద్దలు తిన్న
గోవిందుని తలపింతువు
గోముగ మారాము చేతువు

తల్లి నోట లోకాలన్ని చూపి
మనసలరించిన కన్నయ్యవు నీవు
మురిసెద నీ నగు మోముగని
మరిచెద నీ ఆగడములన్నీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Amma+Pata**

* * *